ChimataMusic.com
Patha Patala Parnasala

# ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన అల్లరి

చిత్రం: చిలక జోస్యం (1982)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన అల్లరి

ఈ అల్లరి పల్లవిలో.. మల్లెల పల్లకిలో.. ఊరేగేదెప్పుడో మరి!

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన అల్లరి

ఈ అల్లరి పల్లవిలో.. మల్లెల పల్లకిలో.. ఊరేగేదెప్పుడో మరి!

ChimataMusic.com
Patha Patala Parnasala

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన సుందరి

ఈ అల్లరి పల్లవిగా.. ఇద్దరు ఒక్కరుగా.. పెనవేసుకుపోతే సరి!

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన సుందరి

ఈ అల్లరి పల్లవిగా.. ఇద్దరు ఒక్కరుగా.. పెనవేసుకుపోతే సరి!

చరణం 1:

చంద్రమోహనం ఆ వదనం.. చందన కలశం ఆ నయనం

చంద్రమోహనం ఆ వదనం.. చందన కలశం ఆ నయనం

ఆ చల్లని వెచ్చనిలో.. వెచ్చని కౌగిలిలో నే కరిగేదెప్పుడో మరి!

చుక్కల నీడల.. వెన్నెల వాడల.. రమ్మని చూపుల.. రాయని జాబులు

చుక్కల నీడల.. వెన్నెల వాడల.. రమ్మని చూపుల.. రాయని జాబులు..

రాతిరికొస్తే సరి.. సరాసరి!

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన అల్లరి

ఈ అల్లరి పల్లవిగా.. ఇద్దరు ఒక్కరుగా.. పెనవేసుకుపోతే.. సరి!

చరణం 2:

నవ్యనందనం ఆ జవనం.. అమృతమధురం ఆ అధరం

నవ్యనందనం ఆ జవనం.. అమృతమధురం ఆ అధరం

ఆ నవ్వుల మత్తులలో.. మత్తుల మెత్తనలో.. నే ఒదిగేదెప్పుడో మరి! ఆ ఆ ఆ ఆ

దిక్కుల చాటుగా.. దేవుని తోడుగా.. మక్కువ పందిట.. చిక్కని సందిట

దిక్కుల చాటుగా.. దేవుని తోడుగా.. మక్కువ పందిట.. చిక్కని సందిట..

ఒక్కటి అయితే సరి.. సరే సరి!

ChimataMusic.com

ఎదలో మోహన లాహిరి.. ఎదుటే మోహన సుందరి

Rathu Rajula Parnasala

ఈ అల్లరి పల్లవిగా.. ఇద్దరు ఒక్కరుగా.. పెనవేసుకుపోతే సరి!